

పిల్లలు

నీతి కథలు,పాటలు,పెంపకం

పిల్లలూ బొమ్మలు వేయడం ఎలా








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120001136

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

పిల్లలూ!
బొమ్మలు వెయ్యడం ఎలా?

ఎ.వి.బి.ఎస్



ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమి
హైదరాబాద్ - 4

ప్రేరణ

ఒడి లోంచి బడికి
బడి నుంచి గుడికి
గుడి నుంచి ఇంటికి తిరిగే లోపల
మనకు ఎన్నో తెలిసీ తెలియని విషయాలు
ఖర్చులేకుండా నేర్పబడే దేవుడి బడి ప్రకృతి!

చెట్లు, పువ్వులు, కాయలు, పళ్లు, పక్షులు, జంతువులు, మనుషులు, ఆకాశం, వర్షం, నీడలు, నీళ్లు, రంగులు ఇలాఎన్నో ఎన్నో మధురమైన, మనోజ్ఞమైన దృశ్యాల్ని మరచిపోలేం!


మరచిపోలేనిమధురస్మృతుల్ని-అందంగా బంధించే కళా ప్రక్రియ చిత్రలేఖనం

భాషాంతర, ఖండాంతర మతాంతర, తేడాలు లేకుండా ఏ వయసు వారికైనా అలరించే సాధనం 'చిత్రలేఖనం'.

లిపి లేని రోజుల్లో లిపిగా చరిత్రని సాక్షాత్కరింపజేసిన విశిష్ఠమైన కళాప్రక్రియ చిత్రలేఖనం.

బండలు, కొండలు, గుడులు, గోపురాలు, మందిరాలు, మనసులు నిండిపోయిన ఈ కళ, ప్రతి మనిషిలోనూ సహజంగాఉంది. అందుకే!జీవితకాలంలో ఎప్పుడో ఒకప్పుడు-బొమ్మ వెయ్యని మానవుడు-అప్పటినుంచి ఇప్పటి వరకూ లేడంటే అతిశయోక్తి కాదు!





ఏ ప్రక్రియ కైనా చిన్ననాటి నుండి సాధన చెయ్యడం-
గొప్పవారు కావాలనుకునే వారికెవరికయినా అత్యవసరం.
చిత్రకారుడిగా ఎన్నో ఏళ్ల పరిశీలనలో, తపనలో వెలువ
డిన నా ఈ పుస్తకం మీ మస్తిష్కాల్లో మంచి గీతల్ని,
రంగుల్నివెలికితీసిమిమ్మల్నిమంచిచిత్రకారుల్నిచేస్తుంది!

నేటి చిన్న చిన్న బొమ్మలే
రేపటి పెద్ద పెద్ద కళాఖండాలు.
ఆలస్యం దేనికి కానివ్వండి



హల్లో! పిల్లలూ!

చిట్టిచిట్టి కుంచె
చిన్నారి కుంచె
చిగురాకు వేసింది.
చిలకల్లే ఎగిరింది! తుర్ర్!!హ్హా!హ్హా!



ఇప్పుడీ పుస్తకం-మీ చేతిలో ఉంది కాబ
బొమ్మలు ఎలా వెయ్యాలా? అని దిగులు అవసరం లేద

ముందుగా పెన్సిలుతో మీ పేరు చక్కగా రాసు
గలిగితే చాలు, మీరూ బొమ్మలు వేసెయ్యగలరు, నిజం

ఎలా అంటే! అలవాటుగా అక్షరాలు రాయడానికి ఉపయోగించే వంపులు తిప్పే ఆ గీతలే బొమ్మలౌతాయి కనుక. మనకు తెలిసిన గీతల్ని రకరకాల ఆకారాలకు అనుగుణంగా అటు ఇటుగా కలగలిపితే చాలు, అవే మంచి మంచి బొమ్మలైపోతాయి.

అన్నట్టు ఓ విషయం! నీలి ఆకాశంలో కదిలే దూదిపింజల్లాంటి మేఘాల్లోను, చిలక్కొయ్యకి తగిలించే బట్టల నీడల్లోను, గోడలమీద వర్షానికి గారలు పట్టిన మరకల్లోను-ఇలా ఎన్నో స్థలాల్లో-ఎన్నో రకాలుగా ఊహించని ఆకారాల్ని బొమ్మలుగా చూడగలిగే సహజ పరిజ్ఞానం ఉంటే బొమ్మలెయ్యడానికి మనలో సగం జ్ఞానం ఉన్నట్లే లెఖ్ఖ!

ఏ పని సాధించడానికయినా కోరిక, తీరిక, ఓపిక, తప్పనిసరిగా ఉంటే సాధించ లేనిదేముంది. వీటితో పాటు పెన్సిలు, రబ్బరు, రంగులు, కుంచెలు, కాగితాలు, నీళ్లు పట్టుకున్నారు కదా!

అయిందా! మరి ఆలస్యం దేనికి పరుగెత్తండి ప్రక్క పేజీలోకి.



అనుకరణ
ఆలోచ





బొమ్మలు వెయ్యాడ
'అఆ' లు రావాల

ఎవరు ఎంత గొప్పవారు కావాలనుకున్నా!
అఆలు రానిదే ఏమీకాలేరు! ఔనా!

'అ' అంటే **అనుకరణ**
'ఆ' అంటే **ఆలోచన**

చిన్నతనంలో అక్షరాభ్యాసం చేసినపుడు
'అ తో అనుకరణ'
పెద్దయ్యాక అర్ధవంతమైనపనులు చెయ్యాడానికి
'ఆ తో ఆలోచనలు'


తొలికళాకారులుతోడుగాఉంచుకోవాలి.


సొంత శైలి అలవర్చుకోవడానికి ఆలంబనగా
ఇవి మనకు ఉపయోగపడతాయి.

ఇప్పుడు మీరు ప్రపంచ భాషనేర్చుకోబోతున్నారు.
నిజం! ప్రపంచంలో ఎవరిభాష ఎవరికి తెలీకపోయినా

అర్ధవంతంగా భావాన్ని చెప్పగలిగే భాష
చిత్రలేఖనం' కనుక.

అనుకరణకి ఆలోచనలు
జతచేసి నూతనత్వానికి నాంధిపలుకుదాం!
పదండి!






అనుబంధాలు

చిత్ర విచిత్రమైన ఈ సృష్టిలో ఎన్నో ఆకారాలు కలిసిమెలిసి రూపాంతరాలు చెంది విశ్వంలో వింతశోభల్ని మనకళ్ళముందుంచి నయనానందపరిచాయి.


అందుకే! కళాప్రపంచంలో ఆకారాల విలువ అనంతమైంది.

కళాకారుడు (చిత్రకారుడు) కావాలనుకునే ప్రతివారికీ ఆకారాలతో అనుబంధం ఎంతయినా అవసరం


మన చుట్టూరా ఉన్న ప్రపంచంలోని ప్రతివస్తువూ యీ ప్రక్కనున్న ప్రధాన రూపాలనుండి ఉద్భవించినవే.




భాషకు అక్షరాల అవసరమైతే!
బొమ్మలకి ఆకారాలే ఆధారాలు!




1. గోళపు ఆకారం, 2 అర్ధగోళపు ఆకారం, 3 ఘనచతురపు ఆకారం, 4 స్థంభపు ఆకారం, 5 షట్కోణపు ఆకారం, 6 శంఖుపు ఆకారం, 7 సూచ్యగ్రస్త ఆకారం,






ఒక ఆకారం నుండి మరో ఆకారం పుట్టడం, అదొకప్రత్యేక ఆకారంగా విడివడడం, నూతన రూపానికి కారణం కావడం -ఇక్కడపరిశీలించండి.



చక్రం, అర్ధచక్రం, చతురస్రం, దీర్ఘచతురస్రం, త్రిభుజం, దీర్ఘత్రిభుజం, అండాకారం, ఇలా ఎన్నెన్నో.....





గుండ్రని ఆకారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని అనుకోడానికి మరో సాక్ష్యం చక్రం. సూర్య చంద్రులకి భూమి దగ్గరగా ఉంది. కనుక,గుండ్రంగా ఉన్నట్లు గమనించాం. దూరంగా ఉంటే మెరిసే చుక్కలనుకునేవాళ్ళం.

ఒక బిందువు నుండి ప్రారంభమైన రేఖ పోయిపోయి గుండ్రంగా మారి అనేక ఆకారాలకి ఆధారమై వివిధ రూపాల్ని మనకందిస్తుంది. అందుకే ఈ రూపాలన్నీ బిందువుకి బంధువులేమో!

ఉదాహరణకి


సరదాగా గమనిస్తే!

రంగు నీళ్లలో తడిసిన చీమ తన కన్నం విడిచి నడిస్తే, ఏర్పడిన ఆకారాలు మనం చూస్తే ఎన్నో ప్రాకారాలకు ప్రేరణగా తోస్తాయి.

మానవ చరిత్రలో 'గుండ్రని ఆకారం'తో చక్రం పుట్టి చరిత్ర గమనాన్నే మార్చేసింది.










గుండ్రం! గుండ్రం
గిరిగిర తి
చక్కని గు

సూర్యుడు
చంద్రుడు
రాత్రీ పగలు
గుండ్రం! గుండ్రం!


నయనం గుండ్రం
ముఖమూ గుండ్రం
నడిచే వాహన
చక్రం! గుండ్రం





ఆపిలు గుండ్రం
గాజులు గుండ్రం!
చదవక పోతే
మార్కులు గుండ్రం!

భూమి గుండ్రం
బూరెలు గుండ్రం
ఎక్కువ తింటే
పొట్ట! గుండ్రం






అండాకారం అందానికి ప్రతిరూపం

గుండ్రని ఆకారం వంగినపుడు వచ్చేదే 'అండాకారం' దేవుడి సృష్టిలోను, మానవుడి సృష్టిలోనూ సమానవిలువలు సంతరించుకున్న అందమైన ఆకారం **అండాకారం**

మనం నిత్యం చూసే ప్రకృతిలోనూ- అనేక వస్తువుల్లోనూ అందాల్ని నింపుకుని ఆకర్షిస్తూ కనుపించే చక్కని రూపం! ప్రాణికోటి ఏదైనప్పటికీ జీవంపోసుకుని తనదైన ఆకారం పొందేవరకూ భద్రంగా ఉంచే దేవుడు చేసిన ఇల్లు-అండాకారం!




అండాకారం
అండాకారం
గుండ్రనిచక్రం
వంగినరూపం

గుట్టుగ పెరిగే
పిట్టకు, పిందెకు
గుడిలో గంటకు
నెలవైన రూపం


భక్తితో కొలిచే
లింగాకారం!
గుండెను, బండను
పోలినరూపం!

ఆకులు,పళ్ళు
పూలరేకులకు
అందం నింపిన
అండాకారం

నింగిని ఎగిరే
గాలిబుడగలో!
విశ్వం నిండిన
చక్కని రూపం!







చతురస్రం సమతకు సుమహారం

ఆనాటినుంచి, ఈ నాటి వరకూ ప్రముఖపాత్రవహించి మానవుని మనుగడలో భాగమైపోయిన నిత్యావసరం-

'చతురస్రం'

నాలుగుమూలలు -నాలుగుకొలతలు సరిసమానంగా వుండే సమతను చాటే **'చతురస్రం'** మానవునికి మరువలేని వరం.


కుర్చీలు,టీవీలు,మెషిన్లు,కుషన్లు,ఇలా ఎందెందు వెదకినా అందందేకలను అంటుంది 'నలుచదరం'


చ్రటం!చ్రటం!
నాలుగు మూలల
నలు చదరం!

పొడవు వెడల్పుల
సమానముంటే!
పిలిచే పేరు
చతురస్రం!

నింగికి ఎగసిన
రంగుల కెరటం!
రెపరెపలాడే
గాలిపటం!

సమతను చాటే
సమాన చ్రటం!
మానవ జాతికి
పరమాదర్శం!







దీర్ఘచతురస్రం సుదీర్ఘమైన ఉపకరణం

ఏపనికైనా! ఏ పరికరానికైనా అవసరమై, ఎంతసాచితే అంతగాసాగే సుదీర్ఘఅస్త్రం! '**దీర్ఘచతురస్రం**'

హెచ్చుతగ్గులకు బంధంవేసి అందంతెచ్చిన '**దీర్ఘచతురస్రం**' చిత్రకారులకు ఆరో్ప్రాణం!

ఇల్లు,రైలు,టేబిలు,మంచం,బెంచీ,సంచీ, ఇలా ఎన్నో రూపాలతో ఎక్కువ తక్కువ కొలతలున్నా, మక్కువ పెంచిన సుదీర్ఘ ఉపకరణం- **దీర్ఘచతురస్రం**'


అందుకే! పొడవు వెడల్పుల సందిగు


దీర్ఘం!దీర్ఘం!
వేసిన మార్గం
దీర్ఘ చతురస్రం!

పొడవు ఎక్కువ
వెడల్పు తక్కువ
సాగిన చట్రం
దీర్ఘ చతురస్రం

సినిమాతెరగా
సింగారించి
పంచన ఉంచిన
పందిరి మంచం

ఎంత సాచినా
సాగే తత్వం!
విశాలమైనది
దీని హృదయం!







త్రిభుజాకారం
తిరుగులేని ప్రాకారం

ఎక్కడ ఏ ఆకారం తో కలిసిఉన్నా! తన ఉనికిని
తెలుపుకునే ఆకారం 'త్రిభుజాకారం'
మూలలు మూడే ఉన్నా! ముచ్చట గొలిపే
చక్కని ఆకారం 'త్రిభుజాకారం'


ఆకారంలో దీర్ఘం పెరిగినా! మూలలు మూడే కలిగి
ఉండడం, -ఈ త్రిభుజానికి ప్రత్యేకం.

శిఖరాలు, కాసుల రాసులు, సీమటపాసులు, బాకులు,
బాణాలు, నక్షత్రాల్లోనూ కనుపిస్తూ అలరించే ఆకారం!

[illegible]

త్రిభుజం! త్రిభుజం
మూడు ముక్కుల
చక్కని రూపం!


ముచ్చట గొలిపే
మూడు మూలల
మేలు కలయికే
త్రిభుజాకారం




చుట్టూ చూస్తే!
చర్చి! మిర్చి
గొడుగు! గోపురం
సాక్షాత్కారం

రెండు త్రిభుజములు
తల క్రిందులైతే
నక్షత్రానికి
అది ప్రతిరూపం!







‘ఆకారాలతో అమితమైన స్నేహం అందమైన బొమ్మలకు శ్రీకారం’

వహ్వా! ఇంతవరకూ! ప్రధాన ఆకారాల్ని అభ్యశించడం ద్వారా, చిత్రకారుడు కావడానికి సగానికి పైగా అర్హతలు సంపాదించారు.

ఇలా...ఆకారాలన్నింటిని పదేపదే అధ్యయనం చేసి గుర్తుంచుకుంటే, మీరు ఏదైనా బొమ్మ వెయ్యాలనుకున్నపుడు మీకు తెలిసిన ఆకారాలకు ఆ బొమ్మను అన్వయించి, చిన్నచిన్న మార్పులు చేసి బొమ్మను పరిపూర్ణంగా వేసెయ్యగలరు.

ఇంకెందుకు! ఆలస్యం! ఉపక్రమించండి!


వేసే ముందు ఈ ప్రక్కనున్న బొమ్మల్ని పరిశీలించ ఏ ఆకారానికి సంబందించిన బొమ్మలు ఆకారా అనుగుణంగా వేసి చిత్రపటంలో చూపడం జరిగి

అలాగే! అన్ని ఆకారాలు కలగలిపి కూడా చిత్రప చూపడం జరిగింది.


వాటిని ఆధారంగా చేసుకుని మీరు కూడా ప్రయత్నించండి! ఓ.కె.




1 వృత్తం, అర్ధవృత్తం లతో గీసిన చిత్రం




2 చతురస్రం-దీర్ఘచతురస్రం లతో గీసిన చిత్రం







3 త్రిభుజాలతో గీసినచిత్రం




4 బహురూపాకృతులతో గీసినచిత్రం.





ఇక్కడ పటల్లో చూపిన బొమ్మలకు,
ఎలాంటి ఎలాంటి ఆకారాలు
అన్వయించాలో ఇవ్వడం జరిగింది. జాగ్రత్తగా
పరిశీలించండి,






1. వ పటము.
చిన్న చిన్న మార్పులతో,
అండాకారం, దీర్ఘచతు
రస్రాలు కలిసి
ఏర్పడిన చిత్రము.







2. వ పటము.
వృత్తాకారము, అండా
కారము, అర్ధవృత్తము
దీర్ఘచతరస్రము, త్రిభు
జాలతో ఏర్పడిన చిత్రము.







బహు రూపాకృతులు భలే!భలే! కనువిందులు

ప్రపంచంలో ప్రతివస్తువూ
ఏదో ఒక రూపాన్ని కలిగి వుండడం నిజం!
మనకు తెలిసి ప్రధానాకారాలకు తప్పనిసరిగా
పోలివుండడం కూడా మరీమరీ నిజం


యీ పేజీలో ఉన్న బొమ్మల్ని మీకు తెలిసిన
ఆకారాలకి అన్వయించండి, లేదా, ఆకారాలకు
బొమ్మల్ని అన్వయించి బొమ్మల్నివెయ్యండి!
మీలోని చిత్ర కారుడికి వెంటనే పరీక్ష పెట్టండి!






ఇక్కడి పేజీల్లో..
ఒక జంతువు, ఒక పక్షి, ఒక బాలుడి చిత్రాలున్నాయి
చూడండి
* ఆకారాలకు అన్వయించడం.
* తర్వాత, తర్వాత మనకు కావలసిన రూపానికి
అవసరమైన చిన్న చిన్న మార్పులు చేసుకోవడం.
* అనుకున్న చిత్రాన్ని ముగించడం.
పరిశీలించండి

ఇక్కడి వరకూ రేఖా చిత్రాలను మాత్రమే
నేర్చుకున్నారు. కదూ!
ఈ ప్రక్కనున్న పేజీల్లో (28,29 పేజీల్లో)
వాటర్ కలర్స్ చిత్రాలను గమనించండి
అలాగే! ఆకారాలకు అన్వయించబడిన
పేపర్ కటింగ్ చిత్రాలను కూడా పరిశీలించండి!










ప్రకృతిలోని అందాల్ని చూసి ఆనందపడని మనిషి సృష్టిలో లేడు. ఐతే! కొందరు మాత్రం తమ ఆనందాన్ని తమకే పరిమితం చేసుకుని వూరుకోలేదు, తాముచూసిన అందాల్ని అందరికీ చూపించి ఆనందించాలనుకున్నారు, ఐతే మారుతున్న కాలంతో మారిపోతున్న అందాల్ని ఎదుటివారికి చూపించడం ఎలా!ఎలా!ఎలా!......

సరిగ్గా! ఆ జిజ్ఞాస నుండే చిత్రకారుడు ఉద్భవించాడు! తను చూసిన అందాలను తిరిగి చిత్రించే ప్రక్రియలు కనుగొన్నాడు, విజయం సాధించాడు. తను అందాలను చూసినప్పుడు పొందే ఆనందం కన్నా! వాటిని చిత్రించి చూపించినపుడు ఎదుటి వారి ఆనందాన్ని చూసినపుడే ఎక్కువ ఆనందాన్ని పొందాడు.

అతని ఆనందం వెనుక ఎంతో కృషివుంది, అన్వేషణ ఉంది, సునిశిత పరిశీలన ఉంది, ఏకాగ్రత ఉంది, సూక్ష్మ గ్రహణ శక్తి ఉంది, దీక్ష ఉంది, పట్టుదల ఉంది,

అందుకే! చిత్రకారులు కావాలను కుంటున్న మీరు కూడా! మంచి చిత్రకారులు కావాలని సులభపద్ధతుల్ని కనిపెట్టి, ఆకారాల ద్వారా బొమ్మల్ని వెయ్యడం, ఎలా అన్నది ఇంతవరకూ చెప్పడం జరిగింది.
కనుక పిల్లలూ! మీరు ప్రధానాకారాల నుండి పుట్టిన రకరకాల ఆకారాల గురించి తెలుసుకున్నారు. వాటిని ఆధారంగా అనేక రకాల బొమ్మలు వెయ్యడం కూడా నేర్చుకున్నారు.






శబాష్!

ఇప్పుడు మీరు ఇంతవరకు తెలుసుకున్న ప్రాథమిక సూత్రాలను అధ్యయనం చేస్తూ కృషి చేస్తే! అతి త్వరలోనే మంచి మంచి బొమ్మలు వేసి మంచి చిత్రకారులుగా తయారవుతారు.

చక్కని బొమ్మలు
చప్పున గీసే చేతులకు
ఎంచక్కని సూచనలు



* అడిగి తెలుసుకుని ఆచరించే విషయాలకన్నా! పెన్సిలుతో పదేపదే గీతలు గియ్యడం ద్వారానే గీతల యొక్క అర్థం, ఉపయోగం తెలుసుకోగలరు.
* మనం ఎక్కడున్నా మనముందున్న దృశ్యాన్నిగాని, వస్తువుని గాని, మనుషుల్నిగాని, అదే పనిగా పరిశీలించడం ద్వారా సృజనాత్మకత, వాస్తవికత అలవడుతుంది.
* మనం వేసే బొమ్మలకు రంగులు ప్రాణం కనుక, ప్రకృతిని, వస్తువుల్ని, మనుషుల్ని, పరిశీలించి రంగుల మేళవింపు అభివృద్ధి చేసుకోవాలి.
* ఆలోచన తట్టగానే బొమ్మలు పుట్టుకు రావాలి కనుక అవసరమైన-పెన్సిలు, రబ్బరు, స్కేలు, డ్రాయింగ్ షీట్స్, రంగులు, టెంప్లెట్స్, బ్రష్‌లు, కత్తెర, రంగుకాగితాలు, జిగురు, సిద్ధంగా ఉంచుకోండి.

శుభం.



